విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19,ఆగస్టు 2023

కబంధ హస్తాల నుండి దేశాన్ని,రాష్ట్రాన్ని కాపాడుకుందాం...

బస్సు యాత్ర ను విజయవంతం చేద్దాం...

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రధాని నరేంద్ర మోదీ కబంధ హస్తాలనుండి దేశాన్ని రక్షించుటకుందాం, సీఎం జగన్ నిరంకుశ పాలననుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అంటూ సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో ఆపార్టీ నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.పాలక ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు తెలియజేసే క్రమంలో వారిని చైతన్య పరిచేదిశగా సీపీఐ రాష్ట్ర నాయకత్వం ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నేపద్యంలో ముందుగా బస్సు యాత్ర గోడ పత్రికలను విడుదల చేశారు. బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 3,4,5 వ తేదీల్లో గుత్తి నుండి బయలదేరి గుంతకల్లు, కళ్యాణదుర్గం,సత్యసాయి జిల్లాలో ధర్మవరం, పుట్టపర్తి, కదిరి ప్రాంతాల్లో రోడ్ షో లు, బహిరంగ సభలు ఉంటాయని 8న తిరుపతిలో ముగింపు సభ జరుగుతుందన్నారు. గడచిన 9 ఏళ్ళ కాలంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా సమస్యలపై దృష్టి సారించలేక పోయాడని గోరు చుట్టు మీద రోకలి పోటులా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయటమే కాకుండా విపరీతంగా ధరలు పెంచారని విమర్శించారు. కులమతాలను రెచ్చగొట్టి మత విభజనకు ఆజ్యం పోశాడని ఏకరువు పెట్టారు.మణిపూర్ లో మానవ మృగాలు మహిళలపై అమానుష దాడులు చేస్తున్నా ఏనాడూ ప్రధాని నరేంద్ర మోదీ నోరుతెరచిన పాపానపోలేదని దుయ్యబట్టారు. మణిపూర్ లో మహిళలు, గిరిజనులు దళితులపై జరుగుతున్న మారణకాండకు మతోన్మాద పార్టీ బీజేపీ బాధ్యత వహించాలన్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని మోదీ మణిపూర్ ఘటనపై కేవలం 36 సెకండ్లు మాత్రమే మాట్లాడాడం హేయమైన చర్య అని అన్నారు.బిజేపీ ప్రభుత్వ హయంలో దేశంలో అభద్రతా భావం నెలకొందని మణిపూర్‌లో కుకీ జాతికి చెందిన ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి ఊరేగించడమే కాకుండా వారిపై అత్యాచారం చేయడం,అడ్డొచ్చిన యువకున్ని నరికి చంపడం నీచాతి నీచమని బీజేపీ పై దుమ్మెత్తి పోశారు.ప్రపంచ దేశాల్లో భారత దేశ పరువు ప్రతిష్టలు మంటగలిశాయని బిజేపీ పై విరుచుకు పడ్డారు.ఇది చాలదన్నట్టుగా హర్యాణా రాష్ట్రంలో మత చిచ్చు రాజేసి వైషమ్యాలను రెచ్చగొట్టి అలజడి సృష్టించారని కేంద్రం పై నిప్పులు చెరిగారు.ప్రధాని మోదీ ప్రతిపక్షాలను విమర్శించేందుకే పార్లమెంటులో మాట్లాడాడని మణిపూర్ ఘటనపై ఒక్క మాట కూడా మాట్లాడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మణిపూర్ లో అటవీ సంపదను అంబానీ,అధాని తదితర కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు బిజేపీ ప్రభుత్వం కుట్ర రాజకీయాలు చేస్తోందని తూర్పారబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రానికి దాసోహమయ్యాడని వైసీపీ కి 151 మంది ఎమ్మెల్యేలు,31 మంది ఎంపిలు శుద్ధ దండగని ఎద్దేవా చేశారు.32 మంది బలిదానంతో పోరాడి విజయం సాధించి రెండు లక్షల కోట్ల ఆస్తులు కలిగిన విశాఖ స్టీల్ ను కేవలం 20 వేల కోట్ల రూపాయలకు కేంద్రం విక్రయిస్తున్నా సీఎం జగన్ నోరు మెదపడం లేదని ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణా యధేచ్ఛగా సాగుతోందని వైసీపీ నాయకులు అడ్డంగా దోచుకుంటున్నారని తూర్పారబట్టారు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం గుడ్లప్పగించి చూస్తోందని జిల్లా కలెక్టర్ సహా మైనింగ్, సంభందిత అధికారులు చేతకానితనంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో మద్యం దుకాణాలతో సీఎం జగన్ లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్నాడని ఏకరువు పెట్టారు. సీఎం జగన్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేక పోయాడన్నారు. కర్నాటకలో అప్పర్ భద్రా, నవలి ప్రాజెక్టులు ఆపాలని రాయల సీమ ను ఎడారిగా మార్చొద్దని సీపీఐ అనేక పోరాటాలు చేసినా సీఎం జగన్ వాటిని ఆపే ప్రయత్నం చేయలేదని బిజేపీ కి దాసోహమాయ్యాడని విమర్శించారు. తుంగ భద్ర నుండి జిల్లాకు రావాల్సిన 32 టిఎమ్సి ల నీరు ఏనాడూ సక్రమంగా రావడంలేదన్నారు. సమాంతర కాలువను ఎర్పాటు చేయలేదని, జిల్లా కు 10 వేల క్యూసెక్కుల నీటి ఉసే లేదని సీఎం జగన్ మోహన్ రెడ్డి పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేసులకు భయపడి సీఎం జగన్ బిజేపీ కి మోకరిల్లాడని బటన్ నొక్కి డబ్బు వేసినట్లుగా రాష్ట్ర ప్రజలు బటన్ నొక్కి జగన్ ను ఇంటికి పంపించేస్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ,శ్రీరాములు, కేశవ రెడ్డి, నారాయణ స్వామి, రమణ , నాగరాజు,సంతోష్ కుమార్,ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకుడు రామాంజనేయులు పాల్గొన్నారు.

గోడ పత్రికలు విడుదల చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : మున్సిపాలిటీలో తొలగించిన 60 సం,,లు పూర్తి అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబస భ్యులను తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు.గుంతకల్లు బిటి పక్కీరప్ప సీపీఐ కార్యలయంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ...మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగ,కార్మికులను పర్మినంట్ చేస్తామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆవైపు ఆలోచించడం లేదన్నారు.గత జులై లో సమ్మె జరిగి ఏడాది దాటినా ఏఒక్క సమస్యపై స్పందించని ముఖ్యమంత్రి గత జూన్ 27న సమస్యలపై అర్జీలు తీసుకొని 50 రోజులు దాటినా కార్మికుల పిఫ్,ఈసి సమస్యలు ఎక్కడ పరిష్కారం కాలేదని,పర్మినెంట్ కార్మికుల జిపిఎస్ ఖాతాలు తెరవలేదని, కరోనా విపత్తులో ప్రాణాలు తెగించి పనిచేసి మరణిస్తే ఇంతవరకు ఎక్షేషియ కాదు కదా కనీసం సంతాపాన్ని కూడా ప్రకటించక పోవడం పారిశుధ్య వృత్తిని,కార్మికులను అవమానించడమేనని యూనియన్ భావిస్తోందన్నారు.క్లాప్ డ్రైవర్ల కు కనీస వేతనాలు 18500/రూ.ఇవ్వాలంటే కూడా కమిటీల పేరుతో కాలయాపన ఏమిటో అర్థం కావడం లేదన్నారు.ప్రాంతీయ కార్యాలయాల్లోనే పిఎఫ్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరితే దిక్కే లేకుండా పోయిందన్నారు. 2 సం,లు దాటినా సరెండర్ లీవుల ఎంక్యాష్మెంట్ కార్మికులకు అందివ్వకపోవడం ప్రభుత్వపు నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు.స్కూల్ స్వీపర్లకు, టాయిలెట్ వర్కర్స్ కు,నగర దీపికలకు కనీస వేతనాలు అందివ్వకుండా దగా చేస్తున్నారన్నారు.పార్క్ వర్కర్లకు ఇతర పొరుగు సేవల సిబ్బందికి హెల్త్ అలవెన్సులు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి ఏడాది దాటినా అతీగతి లేని తరుణంలో చర్చలు కాదు పరిష్కారాలు కావాలంటూ ఆగస్టు 22న సీడీఎంఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు,ఈ ధర్నాకు కార్మికులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య,మున్సిపల్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు కొండయ్య,నర్సయ్య,నాయకులు చిన్నా, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుల్లాయిస్వామి జి.చిరంజీవి

విశాలాంధ్ర-గుంతకల్లు : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర సుమారు 2000 మంది విద్యార్థులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు.ఈ భారీ బహిరంగ సభకు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళాయి స్వామి జి.చిరంజీవి, సిపిఐ నియోజవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, పట్టణ కార్యదర్శి గోపీనాథ్, మండల కార్యదర్శి రాము రాయల్ హాజరయ్యారు. బహిరంగ సభ అనంతరం సిపిఐ కార్యాలయంలో గుంతకల్లు నియోజకవర్గం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈ కుళాయిస్వామి, జి.చిరంజీవి గుంతకల్ నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నుక చేశారు.గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడుగా ఎస్.వేణు గోపాల్, ఉపాధ్యక్షులు గా అఖిల్ కుమార్,శివమణి,చిన్ని,విజయ్ ,అమృత,సహాయ కార్యదర్శిలు గా చిన్న,నారాయణస్వామి సైలాస్, ఉపేంద్ర,రోజా 27 మంది నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు,47 కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక చేశారు.ఈ సందర్భంగా జి.చిరంజీవి మాట్లాడుతూ... ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభలు సెప్టెంబర్ 28 నుండి 1వ తేదీ వరకు బీహార్ లోని బెగుసరై జిల్లాలో జరుగుతున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర నిర్మాణ మహాసభలు నెల్లూరులో సెప్టెంబర్ 13, 14 వ తేదీన జరుగుతాయని అదేవిధంగా అనంతపురం నగరంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ మహాసభలు ఈనెల 23వ తేదీన జరుగుతున్నాయన్నారు. కావున దేశవ్యాప్తంగా హై స్కూల్ హాస్టల్ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మండల నియోజవర్గ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నిర్మాణం బలోపితం చేసుకోవడం జరుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల కొరకు పోరాటాలకు విద్యార్థులను సంసిద్ధం చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ భావజాలంతో జాతీయ నూతన విద్యా విధానాన్ని అమలులోకి తీసుకొని వచ్చిందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం వలన పేద మధ్య బడుగు బలహీన అనుగారిన వర్గాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్ష వలె మారుతుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై పోరాటాలకు సిద్ధం అవ్వాలన్నారు.. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలకు నిధులు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దమ్ము ధైర్యం ఉంటే విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని హెచ్చరించారు. అప్పుడే విద్యావ్యవస్థ మెరుగవుతుందన్నారు. రానున్న రోజుల్లో దీన్ని ఎండగడుతూ భవిష్యత్తు కార్యచరణ కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ నిర్మాణం బలోపేతం కోసం కృషి చేయాలి విద్యారంగ సమస్యలపై రాజులేని పోరాటాలు చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి కుల్లాయప్ప,వెంకట్ నాయక్ ,వినోద్ కుమార్ , గుత్తి ,గుంతకల్, పామిడి కళాశాల విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

చిట్ ఫండ్ సంస్థ పై సీఎం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ పై సీఎం జగన్ మోహన్ రెడ్డి కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు.జాఫర్ సహా ఆపార్టీ నాయకులు వైసిపి ప్రభుత్వ చర్యల ను నిరసిస్తూ సీపీఐ జిల్లా కార్యాలయం నుండి పాతఊరు మహాత్మ గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేశారు.అనంతరం మోకాళ్ళపై నిలబడి వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న ప్రముఖ దినపత్రికలు, మీడియా అధినేతల వ్యాపారాలపై సీఎం జగన్ మోహన్ రెడ్డి సిఐడి అధికారులు, పోలీసులను ఉసిగొల్పి దాడులు చేయించడం దుర్మార్గమని ఘాటుగా విమర్శించారు. మార్గదర్శి చిట్ ఫండ్ పై రాష్ట్ర వ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్ లోనూ ఖాతా దారులు ఫిర్యాదు చేసిన దాఖలాలు లేవని అయినా సీఎం జగన్ తన నిరంకుశ ధోరణితో మార్గదర్శి కార్యాలయాలపై దాడులు చేయించడం సిబ్బందిని గెంటి వేయించడం ప్రజాస్వామ్యన్ని అపహాస్యం చేయడమే నని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు స్టే ఇచ్చినా వాటిని బేఖాతరు చేస్తూ దాడులు చేయించడంతో సీఎం జగన్ నియంతృత్వ పోకడలు ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. రామోజీ రావు సహా ఇతర వ్యాపార వేత్తల పత్రికలను, చానెళ్లను నిర్బంధించి ప్రజలకు సరైన సమాచారం అందకుండా సీఎం జగన్ తన తుగ్లక్ వ్యవహారాన్ని ప్రదర్శిస్తున్నాడని దుమ్మెత్తి పోశారు. మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ సహా మీడియా ఛానెళ్ళు, పత్రికల సంస్థలపై సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వం పై సీపీఐ అధ్వర్యంలో ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు రామక్రిష్ణ,శ్రీరాములు, కేశవ రెడ్డి,నారాయణ స్వామి,రమణ, సంతోష్ కుమార్, నాగరాజు,నాయకులు అల్లిపీర,చాంద్ బాష, మురళి, సూరి, రాజు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లు తొలగించడానికి ఎమ్మెల్యే కేశవ్ కుట్ర

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన సానుభూతిపరుల ఓట్లను తొలగించడానికి ఉరవకొండ ఎమ్మెల్యే కేశవ్ కుట్ర చేస్తున్నారని వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఆరోపించారు. శుక్రవారం ఉరవకొండలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం ఎక్కడుందో కూడా తెలియని ఎంపీ రఘురామ కృష్ణంరాజు ద్వారా వైసిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించాలని ఎన్నికల కమిషన్కు ఫిర్యాదు చేయించి కేశవ్ కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. వైసిపి సానుభూతిపరులు వందల మంది బతికున్న వారిని చనిపోయినట్టు వారి పేర్లు తొలగించాలని కేశవ్ ఫిర్యాదు చేయించడం సిగ్గుచేటు అన్నారు. కూడేరు మండల జడ్పిటిసి భర్త చనిపోయినట్లు కేశవ్ ఫిర్యాదు చేశారన్నారు.చనిపోయినట్లు కేశవ్ ప్రకటించిన జాబితాలోని వ్యక్తులు త్వరలోనే మీడియా ముందుకు తీసుకువచ్చి కేశవ్ యొక్క దిగజారుడు రాజకీయాన్ని ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఉరవకొండ నియోజకవర్గంలో చనిపోయిన వారు మరియు ఒక వ్యక్తికి మూడు నాలుగు చోట్ల ఓటర్లు నమోదయి ఉన్నారని అలాంటి వారిని గుర్తించి కేవలం ఒక్క ఓటు మాత్రమే నమోదు చేసుకునే విధంగా మిగిలిన ఓట్లను తొలగించాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఎలక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేశారని కానీ ఒక పత్రికలో వాస్తవ విరుద్ధమైన కథనాన్ని ప్రచురించడం శోచనీయమన్నారు. ప్రతి ఎన్నికలలోనూ దొంగ ఓట్ల తో గెలుస్తూ వస్తున్న కేశవ్ ఈసారి దొంగ ఓట్లను తొలగిస్తుంటే తాను ఓడిపోతానని తెలిసి అనేక కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, మండల కన్వీనర్ నరసింహులు, జడ్పిటిసి సభ్యులు పార్వతమ్మ, ఎంపీపీ చంద్రమ్మ, మాజీ ఎంపీపీ ఏసీ ఎర్రి స్వామి,సర్పంచ్ లలిత, ఆ పార్టీ నాయకులు బసవరాజు, అశోక్ కుమార్, తేజనాథ్, గోవిందు,ఓబన్న, సలీం, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోనేహాళ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అనుమతులు లేకుండా ఇసుక ట్రాక్టర్లు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తుండడంతో బొమ్మనహాళ్ ఎస్ఐ శివ స్వాధీనం చేసుకొని శుక్రవారం కేసు నమోదు చేశారు. మండలంలోని వేదావతి హగరి నుండి. ఇసుకను అక్రమంగా గోనేహాళ్కు రవాణా చేస్తుండడంతో ఎస్ఐ శివ రికార్డులను అడుగగా ఎలాం టి రికార్డులు చూపించక పోవడంతో బొమ్మనహాళ్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరిపితేచర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి క్రీడాకారులకు దుస్తులు అందజేత

విశాలాంధ్ర - పుట్లూరు : అనంతపురం జిల్లాస్థాయి క్రీడా పోటీలలో కళ్యాణదుర్గం పట్టణంలోని కరణం సిక్కప్ప హై స్కూల్ నందు జరిగిన హ్యాండ్ బాల్ క్రీడా పోటీలలో గెలుపొంది. ఈ నెల 19,20 తేదీలలో ఒంగోలులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులుకు ముక్కోటి అంబికా సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ స్పోర్ట్స్ టీషర్ట్స్ షార్ట్స్ అందచేయడం జరిగినది. ఈ సందర్భంగా దంపెట్ల శివ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలు కూడా ఆడాలని ఆటలు ఆడడం వలన ఉత్సాహం ఉల్లాసం తో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని ఇది ఒక వ్యాయామం లాంటిదని రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ జిల్లా కార్యదర్శి శివశంకర్, త్రోబాల్ సెక్రటరీ రవి, హ్యాండ్ బాల్ కోచ్ భరత్, పిఈటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్ సేవలను ఉపయోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ యం.గౌతమి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు మరింత విస్తరించేందుకు మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ఎంతో ఉపయోగపడు తుందని జిల్లా కలెక్టర్ యం.గౌతమి పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో కెనడియన్ రెడ్ క్రాస్ వారిచే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖకి అందజేసిన మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్ ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కడైనా అత్యవసర పరిస్థితి ఉంది ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడి రక్తం అవసరం ఉన్న సమయాల్లో మెరుగైన సేవలు అందించేందుకు ఈ వ్యాన్ ఎంతో తోడ్పడుతుందన్నారు. మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్ సేవలను చక్కగా ఉపయోగిం చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాయిస్ ఛైర్మెన్ డా.లక్ష్మణ్ ప్రసాద్, సెక్రెటరీ మోహన్ కృష్ణ, కోశాధికారి మల్లికార్జున, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు, డిఎంహెచ్ఓ డా. యుగంధర్, ఈసీ మెంబర్ డా.మనోరంజన్ రెడ్డి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ రమణారెడ్డి, పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం నేర్పాలి

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్న బీజేపీ, వైసీపీ ప్రభుత్వాలకు గుణపాఠం నేర్పేందుకు సీపీఐ శ్రేణులు సమాయత్తం కావాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర రెడ్డి భవన్ లో నగర సమితి సమావేశం నిర్వహించారు. ఎఐ ఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జాఫర్ సహా నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 3,4,5 తేదీల్లో బస్సు యాత్ర అనంతపురం జిల్లాకు రానున్నదని యాత్ర జయప్రదం ఆయేందుకు అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ నెరవేర్చలేక పోయాయని విమర్శించారు. అటు బీజేపీ ఇటు వైసీపీ ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాన్ని బహిర్గతం చేసి ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శులు రమణ, అల్లి పీర,నాయకులు బంగారు బాష, కృష్ణుడు, కుర్షిద, ఈశ్వరయ్య,నారాయణ స్వామి, చాంద్ బాష, జయలక్ష్మి పాల్గొన్నారు.

పేదలకు న్యాయం చేయండి మహాప్రభు..

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: పేదలకు మాత్రమే ప్రభుత్వం తెల్ల కార్డులు జారీ చేసిందని ప్రతినెలా ఇచ్చే రేషన్ బియ్యాన్ని సకాలంలో ఇవ్వాలని తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన వందలాది మంది మహిళలు తాహసిల్దార్ కు నిబంధనల తో కూడిన వినతిపత్రం అందజేసి వారు మాట్లాడుతూ సార్ పేదల బియ్యం కోసం అర్ధరాత్రి పూట పిలుస్తున్నారని, ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఏదో ఒక సమయం దేటు ఇచ్చి మాకు న్యాయం చేయాలని వారు డిప్యూటీ తాహసిల్దారు వేడుకున్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బియ్యం మీకు సకాలంలో అందిస్తామని హామీ ఇవ్వడంతో వినతిగారు. ఈ కార్యక్రమంలో రాజు, డిప్యూటీ తాహసిల్దార్ నాగరాజు, సీఐ తేజ మూర్తి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర -రాయదుర్గం: రాయదుర్గం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ విద్యార్థి యువజన సంఘాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ముట్టడికి వెళ్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులను శుక్రవారం అక్రమంగా రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. రాయదుర్గం తాలూకా అధ్యక్ష కార్యదర్శలు కుమార్, కోట్రేష్, బంగి శివ, నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ని సస్పెండ్ చేయాలని జూనియర్ కళాశాలలో ఆగస్టు 15 తేదీన సెల్ ఫోను తన వద్ద ఉందని ఉద్దేశంతో విద్యార్థి ఇషాక్ ను చిత్రహింసలు చేసిన ప్రిన్సిపల్ పై కఠినమైనటువంటి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనకి ప్రధాన కారకులైనటువంటి ప్రిన్సిపాల్ వైఖరిని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ నాయకులు నవీన్, అనిల్, వివేక్, వీరేష్, గౌతమ్, లోకేష్, వంశీ, ఇరేష్ , విద్యార్థులు యువజన సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

లేపాక్షి దేవాలయ హుండి లెక్కింపు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి దుర్గా వీరభద్రేశ్వర స్వాముల ఉండి శుక్రవారం ఉదయం లెక్కించారు భక్తులు యాత్రికులు గ్రామస్తులు ఉండిలో వేసిన నగదు 81 రోజులలో 1,88,988 వేలు దేవాలయానికి ఆదాయం అందిందని ఉండి పర్యవేక్షణ ఇన్స్పెక్టర్ నరసింహారాజులు ,కార్యనిర్వహణ అధికారి నరసింహమూర్తి తెలిపారు. ఉండి లెక్కింపులో గ్రామస్తులు యాత్రికలు పాల్గొని లెక్కించారు. గ్రామ పెద్దలు రామచంద్రరావు, రామాంజనేయులు ఉన్నారు..

ఈ-క్రాప్ బుకింగ్ పకడ్బందీగా చేయాలి

విశాలాంధ్ర-రాప్తాడు: ఈ ఏడాది ఖరీఫ్ సీజనులో రైతులు సాగుచేసిన పంటలకు ఈక్రా-ప్ బుకింగ్ ను పకడ్బందీగా చేయాలని జెడిఎ ఐటి బాలసుబ్రమణ్యం ఆదేశించారు. రాప్తాడు మండలంలోని హంపాపురం, మరూరు, బండమీదపల్లి, గొందిరెడ్డిపల్లి గ్రామాల్లోని పొలాల్లో ఏఓ వెంకటేశ్వరప్రసాద్ తో కలిసి వీఆర్ఓలు, గ్రామ సర్వేయర్లు, వ్యవసాయ సహాయకులతో పంట నమోదు ప్రక్రియను ఏ విధంగా చేయాలి వాటిలో వచ్చే సాంకేతిక లోపాలను కనుగొని వారికి తగు పరిష్కార మార్గాలు సూచించారు. క్రాప్ బుకింగ్‌లో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా పంట సాగు చేసిన రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. ఒకవేళ పంట సాగు చేసి ఇ-క్రాప్ బుకింగ్ చేయించుకోకపోతే రైతుల వద్దకు వెళ్లి వారి పంట వివరాలు సర్వే నెంబర్ తో సహా ఈక్రాప్ బుకింగ్ చేయాలన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విఏఏ గౌస్ బాషా, విహెచ్ఎ హర్షవర్ధన్, నవ్య, ప్రియలత ఎంపీఈఓ గంగరాజు, పద్మ పాల్గొన్నారు.

పజా సంక్షేమం, అభివృద్ధి టీడీపీతోనే

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ మేనిఫెస్టో ఇంటింటికి తిరిగి ప్రజలకు తెలియజేసేందుకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధి టిడిపి తోనే సాధ్యమన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రజలు నలిగిపోతున్నారని అక్రమ కేసులు పెట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలను అణగదుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు దేగల క్రిష్ణమూర్తి,మాజీ ఎంపీటీసీ చంద్రాయుడు, సీనియర్ నాయకులు మారుతీ నాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ మాసూల చంద్రమోహన్ ,ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు, ఎస్సీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు డాల్ వీరనారాయణ, శింగనమల మాజీ సర్పంచ్ ముంత వెంకటేష్, కొయ్యగూర పెద్దన్న, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో షిర్డీసాయి నగర్ లో రూ. 14.50 లక్షల ఎంపీ నిధులతో చేపట్టిన సిసి రోడ్ నిర్మాణ పనులకు ఎంపి తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళులా భావించి పాలనసాగుతోందన్నారు.ఓ వైపు సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు మరోవైపు అభివృద్ధి పనులను కూడా వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ స్థాయికి తీసుకువెళ్తున్నారని చెప్పారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేశామన్నారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలతో పాటు సిసి రోడ్లు, డ్రైనేజీలు,ప్రభుత్వ భవన నిర్మాణాలు చేపడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చందా చంద్రమ్మ, జెడ్పిటిసి ఏసీ పార్వతమ్మ, సర్పంచ్ లలిత, ఉప సర్పంచ్ వన్నప్ప, వైస్ ఎంపిపి నరసింహులు, వార్డు సభ్యులు రేణుక,వాసు,ఓబులమ్మ, శర్మాస్, ఎంపీటీసీలు ఈడీగ ప్రసాద్, హెరాన్నూరు సాబ్, కో అప్షన్ సలీమ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, పీఏసీఎస్ చైర్మన్ వడ్డ షేక్షావలి, మాజీ ఎంపీపీ నాగేశ్వరరావు, నాయకులు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి,ఓబన్న, ఆసిఫ్,అన్వర్, జోగి భీమన్న,పచ్చి రవి, రఫీ,ఎంపిడిఓ అమృత్ రాజ్, పీఆర్ డీఈ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

M/s Hindustan Petroleum Corporation Limited is operating a retail outlet in the name and style of M/s sree Durga petroleum service situated at Anantapur commissioned in the year 1977 as a partnership firm having (i) Shri. L.S. Shivaji Rao (ii) Shri. L.S. Narayana Rao and (iii) Shri. L. S. Ramnath Rao, as partners.

The Corporation is in receipt of an application for reconstitution of M/s Sree Durga petroleum service from (i) Shri. L.S. Swami Rao S/o Late L.S. Shivaji Rao (33.3%) (ii) Shri. L.N. Srinath Rao S/o Late L.S. Narayana Rao (33.4%) and (iii) Smt. L.S. Usha W/o Late L.N. Shyam Sundar (33.3%) stating that Shri. L.S. Shivaji Rao and Shri. L.S. Narayana Rao have expired on 23.10.2016 and 02.02.2021 respectively while Shri. L. S. Ramnath Rao voluntarily resigned from the dealership on 10.06.2000 and accordingly, the subject dealership firm of M/s. Sree Durga petroleum service be reconstituted in their favour.

Therefore, responses/objection, if any, for such reconstitution are hereby invited by the undersigned from the concerned partners/ their legal heirs [if the partner(s) have expired] to be submitted within 30 days from the date of publication of this notice along with supporting documents of legal heirship or proof of identity, as applicable.

Any responses/objection submitted beyond the stipulated 30 days period will not be entertained. If the Corporation receives no responses/objection within the stipulated 30 days period, it shall be constructed that such remaining partner / legal heir, if any, do not have any claim over subject dealership, in which case, the Corporation shall be at liberty to take appropriate action as per the applicable Guidelines for Reconstitution of Retail Outlet / SKO-LDO Dealerships.

KBy order of the undersigned

P.K. VISWANADHAM, Dy. General Manager - NWP SCZ & Adl. Charge - Kadapa R.O

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 19,ఆగస్టు 2023

సరస్వతి పుత్రుడికి జిల్లా కలెక్టర్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెనుకొండ : సరస్వతి పుత్రుడికి జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు రూపా యలు1,44,000 చెక్కును అందజేశారు. శుక్రవారం పెనుకొండ మండలంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. గుట్టురు గ్రామ సచివాల యాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులు ఆధ్వర్యంలో విరాళాలు సేకరించిన సుమారు 1,44,000 వేల రూపాయలు డేనియల్ నాయక్ కు అందజేశారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి, కర్నూల్ విశ్వ భారతి వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన డేనియల్ నాయక్‌ను అభినందనలు తెలిపారు. జిల్లా యంత్రాంగం మీకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ మరియు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు సెరికల్చర్ జెడి పద్మావతి, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మత్స్య శాఖ ఏడి చంద్రశేఖర్ రెడ్డి,ఏపీఎంఐపీ జిల్లా అధికారి సుదర్శన్,తాహసిల్దారు, స్వర్ణలత, ఎంపీడీవో శివ శంకరప్ప, సచివాలయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ ప్రచార జాత...బస్సు యాత్రను జయ ప్రదం చేద్దాం

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెనుకొండ,హిందూపూర్, మడకశిర, తాలూకా పరిధిలోని అన్ని సిపిఐ మండల కార్యదర్శిలు, రైతు సంఘం ఏఐటియుసి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశాలకి శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొనగా ఈ సమావేశానికి పెనుకొండ నియోజకవర్గ కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వేమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాలుగు సంవత్సరాలుగా రివర్స్ పాలన సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి అటకెక్కిందని, వ్యవసాయ, పారిశ్రామిక,నీటి పారుదల రంగాలు నిర్వీర్యయమయ్యాయని,వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చేది గోరంత దోచుకొనేది కొండంతన్నారు. ఏపీ అప్పు పది లక్షల కోట్లకు చేరిందని అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్యుత్ చార్జీలను 8దఫాలుగా పెంచి పేదలపై 50వేల కోట్లను గుది బండగా మోపిందన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ హామీని తుంగలో తొక్కి నిరుద్యోగాన్ని పెంచుతున్నారన్నారు. ప్రాణ త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్రం అమ్మాలని చూస్తుంటే జగన్ సర్కార్ నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహ రిస్తుందని అగ్రహారం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రశ్నించే గొంతులను భయభ్రాంతులకు గురి చెయ్యడమే కాకుండా జైళ్లకు పంపుతుందని ఇలాంటి ప్రభుత్వాలకు రోజుల దగ్గర పద్దాయన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమ వెనుకబడిన ప్రాంతాలకు ప్యాకేజీ మంజూరు చెయ్యాలని డిమాండ్ చేశారు. హంద్రీ నీవా సత్వరం పూర్తి చేసి సాగు తాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేపాక్షి నాలెడ్జ్ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలన్నారు లేని ఎడల ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలాగా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు కాటమయ్య, మడకశిర నియోజకవర్గం కార్యదర్శి భాగ్యమ్మ, హిందూపురం పట్టణ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, లేపాక్షి మండల కార్యదర్శి శివప్ప, సోమందేపల్లి మండల కార్యదర్శి బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రైతు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు, ఏఐటీయూసీ హిందూపురం పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి, సోమందేపల్లి మండల నాయకులు చాంద్ బాషా, ఆంజనేయులు ,అంకన్న, పెనుగొండ మండల కార్యదర్శి వెంకటేష్ ,హిందూపురం ఫక్రుద్దీన్ ,సురేష్ ,హలీం, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

విశాలాంధ్ర-కదిరి: ఎన్ పి కుంట సోలార్ పవర్ ప్లాంట్ లో ఫిరోజ్ ఖాన్ (27)మృతి చెందారు. శుక్రవారం 250ఎండబ్లు టాటా పవర్ ప్లాంట్ నందు రోజువారీ లేబర్ కటింగ్ చేస్తున్న సమయంలో సోలార్ పవర్ ప్లేట్ తగిలి షాక్ కు గురికావడంతో తోటి కార్మికులు గమనించి హుటా హుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే ఫిరోజ్ ఖాన్ మృతి చెందినట్లు ధ్రువీకరించారు.మృతి చెందిన ఫిరోజ్ ఖాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సురేంద్ర చౌదరి డిమాండ్ చేశారు.

పెండింగ్ బిల్లులు చెల్లించండి

విశాలాంధ్ర-చిలమత్తూరు: ఉపాధి కూలీ పనులు చేసిన పెండింగ్ లో ఉన్న 8 వారాల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎండీఓ కార్యాలయంలో కాళీ కుర్చీకి వినతీ పత్రం అందజేసేందుకు వెళ్లారు. 11 గంటలైన ఎండీఓ కార్యాలయం కు రాకపోవడంతో ఖాళీ కుర్చీకి వినతీపత్రం అందజేశారు.అదికారులు కార్యాలయాలకు సమయానికి రాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు ఇలాంటి అదికారులపై చర్యలు తీసుకోవడంతో పాటు స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే పెండింగ్ ఉపాధి బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.పే స్లిప్ ఎప్పటికప్పుడు పంపిణి చేయాలని పని ప్రదేశాలలో కనీస వసతులు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

విద్యార్థి చదువుకు ఆర్థిక చేయుత

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని అల్విన్ కాలనీలో నివాసం ఉంటున్న రవీంద్ర నాయక్ కుమారుడు డేనియల్ నాయక్ కు ఎంబీబీఎస్ సీటును కర్నూల్ లోని విశ్వభారతి మెడికల్ కళాశాల లో చేరడానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున వార్తాపత్రికల కథనం చూసి శుక్రవారం శ్రీకృష్ణదేవరాయ కన్స్ట్రక్షన్ ఎస్ కే సి ఎం డి ఎల్ నారాయణ చౌదరి తన వంతు సహాయంగా పట్టణంలోని రహదారులు భవనాల అత్యధిక గృహం నందు విద్యార్థిని పిలిపించి విద్యార్థి చదువు కోసం తన వంతు సహాయంగా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. బాగా చదువుకుంటే ఇంకా ఆర్థికంగా ప్రతి ఏడాది కూడా తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.చదువుకుని సమాజానికి ఉపయోగపడాలని తెలిపారు. ఆర్థిక సాయం అందించినందుకు విద్యార్థి డేనియల్ నాయక్ తండ్రి రవీంద్ర నాయక్ ఎల్ నారాయణ చౌదరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నీరుగంటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ముదిగుబ్బ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకత్వం చేపట్టిన బస్సు యాత్ర కా ర్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ ముదిగుబ్బ మండల కార్యదర్శి చల్లా శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సిపిఐ నాయకులు శుక్రవారం మండలకేంద్రమైన ముదిగుబ్బలో గోడపత్రికలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి తిప్పయ్యతో పాటు సీనియర్ నాయకులు కృష్ణయ్య, శ్రీరాములు, వెంకటనారాయణ ,శంకర ఆదెప్ప వెంగము ని ,లింగప్ప ,లక్ష్మీనారాయణ, తుమ్మల చిన్నప్ప పాల్గొన్నారు.

తమలపాకు అలంకరణలో పెద్దమ్మతల్లి



విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సారే వీధిలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం బిగ్గ వంశస్తుల ఆధ్వర్యంలో 1000 తమలపాకుల తో ప్రత్యేక అలంకరణను అర్చకులు వెంకటేష్ శర్మ గావించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసం మొదటి శుక్రవారం అందరికీ శుభం కలగాలన్న తలంపుతో ప్రత్యేక పూజలతో పాటు ఈ తమలపాకుల అలంకరణ చేయడం జరిగిందన్నారు. అధిక సంఖ్యలో భక్తాదులు దర్శనం చేసుకున్నారని తెలిపారు.

విద్యార్థులకు క్రీడలు మానసిక ఉత్తేజం

విశాలాంధ్ర-బుక్కపట్నం: క్రీడల ద్వారా మానసిక ఉత్తేజం, నైపుణ్యం పెంపొందించు కోవచ్చని ఎంఈఓ గోపాల్ నాయక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నందు షూటింగ్ బాల్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేటి తరం యువత విద్యార్థులు క్రీడలతోపాటు చదువులో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ పోటీలలో ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 50 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా 24 మంది విద్యార్థులు జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని వీరు సెప్టెంబర్ నెల 8వ తేదీ నుంచి 10 వరకు నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి 42వ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాస్థాయి షూటింగ్ బాల్ కార్యదర్శి పూల శివప్రసాద్, ప్రధాన ఉపాధ్యాయుడు జగదీశ్వర్, వెంకటేశ్వర ప్రసాద్, పీడీలు నాగరాజు, కర్ణ కుమారి, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తీర్చడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజా సమస్యలు తీర్చడమే నా లక్ష్యము అని, అందుకే ప్రతిరోజు గుడ్ మార్నింగ్ పేరిటన గడపగడప అనే కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకొని,సమస్యల పరిష్కారం కొరకు తన వంతుగా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని 26వ వార్డులో గడపగడపకు అనే కార్యక్రమాన్ని వారు నిర్వహిస్తూ, ఇంటింటా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఎదురుగా వారి చదువు విషయం?ఎక్కడ చదువుతున్నారు?అన్న ఆరా తీస్తూ చక్కగా చదువుకోవాలని వాళ్లను ప్రోత్సహించారు. వార్డులో రోడ్లు కావాలని, డ్రైనేజీ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. అదేవిధంగా రాత్రిపూట ఈ వార్డులో వీధి దీపాలు అంతంత మాత్రమే ఉన్నాయని, ఆ సమస్యను కూడా పరిష్కరించాలని ఎమ్మెల్యేను ప్రజల కోరారు. ఎమ్మెల్యే కమీషనర్ బండి శేషన్నతో మాట్లాడుతూ సమస్యలను వివరించి, త్వరగా పరిష్కరించాలని వారు సూచించారు. ఏ వార్డులో కూడా ప్రజల నుండి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వారు అధికారులను ఆదేశించారు. శానిటేషన్ విభాగంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణ నిత్యం ఉండాలని వారు తెలిపారు. ప్రజల ద్వారా ఫిర్యాదులు అందకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తం రెడ్డి, మేడాపురం వెంకటేశు, రాయపాటి రామకృష్ణ, వైఎస్ఆర్సిపి నాయకులు కాచర్ల అంజి, కత్తే పెద్దన్న, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

టీడీపీ తోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం 18వ వార్డు,బడే నాయక్ తాండ లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి మినీ మేనిఫెస్టో వివరించారు. సందర్భంగా సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో వైసిపి ప్రభుత్వం తీవ్రస్థాయిలో పేదలపై వివక్ష చూపిస్తుందని అభివృద్ధికి ఆమడ దూరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉందన్నారు. అర్హులకు రావలసిన సంక్షేమ పథకాలను నిబంధనలు పెట్టి దూరం చేశారన్నారు. రాష్ట్రంలో అసమర్థ అవినీతి ప్రభుత్వం నడుస్తోందన్నారు. చంద్రబాబునాయుడు అమరావతి రైతుల ద్వారా 34 వేల ఎకరాలు సేకరిస్తే వైసిపి ప్రభుత్వం అందులో ఒక్క ఎకరాన్ని కూడా అభివృద్ధి చేయలేక చేతులు ఎత్తేసిందన్నారు. అమరావతిని ప్రపంచ పటంలో నిలిచేలా అభివృద్ధి చేయాలని దృఢసంకల్పంతో చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తే జగన్మోహన్ రెడ్డి అమరావతిని అభివృద్ధికి నోచుకోకుండా చేశాడని తీవ్రస్థాయిలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పుట్టపర్తి అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందని తిరిగి పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకెళ్లాలంటే ఖచ్చితంగా తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, పార్లమెంట్ కార్యదర్శి మాధవి,మండల మహిళా అధ్యక్షురాలు రాధమ్మ,మాజీ కౌన్సిలర్ చెన్న కృష్ణమ్మ,ఒడిసి మహిళ నాయకురాలు మస్తానమ్మ,పల్లె రఘునాథ్ రెడ్డి గారి పిఏ ఎద్దుల ఈశ్వర్ రెడ్డి,సరోజినీ బాయ్,శాంతి బాయ్,సాయి లీల బాయ్,ఎం రామాంజినమ్మ భాయ్,చంద్రిక భాయ్,ఆర్ సుజాత భాయ్,సుభాషిని భాయ్,బాలాజీ,రఘువరన్ యాదవ్,అశోక్,వెంకట్ రాముడు పాల్గొన్నారు.

శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

భూమి పూజలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి

విశాలాంధ్ర - ఎన్‌పికుంట : ప్రపంచ ప్రసిద్ధిగాంచి పర్యాటక కేంద్రంగా వెలుగొందుతున్న తిమ్మమ్మ మర్రిమాను (గూటి బైలు) వద్ద శ్రీకృష్ణ దేవరాయల విగ్రహం ఏర్పాటు చేయడానికి భూమి పూజ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిమ్మమ్మ మర్రిమాను సన్నిధిలో శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఏర్పాటు చేయడానికి కృషి చేసిన నాయకులకు స్థానికులు అందరికీ ప్రజలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తిమ్మమ్మ మర్రిమాను ప్రపంచ పర్యాటక కేంద్రంగా వెలుగొంది ఇప్పటికే ఎంతోమంది భక్తులు మర్రిమానాలను సందర్శించడానికి వస్తున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుంచి శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రజల నుంచి వినతి పత్రాలు వస్తున్న కొంతమేర ఆలస్యం జరిగిందని అయితే భూమి పూజ జరిగిందని విగ్రహ ఏర్పాటును కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు .కార్యక్రమంలో సర్పంచ్ విష్ణుమూర్తి, వైసిపి నాయకులు కేశవ, ఏపీ బలిజ సంఘం నాయకులు నారాయణస్వామి, మురళి, ఆంజనేయులు, వెంకటనారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం



విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లా కేంద్రం పుట్టపర్తి లో ఏ ఆర్ హెడ్ క్వార్స్ నందు ఏ ఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తూ ఇటీవల కిరణ్ కుమార్ మృతి చెందాడు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాధవరెడ్డి కిరణ్ కుమార్ కుటుంబానికి 75000 రూ రూపాయల చెక్కు ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏఆర్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ, 2023 జులై 7 న మృతి చెందాడన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ కిరణ్ కుమార్ కుటుంబానికి జిల్లా పోలీస్ కార్యాలయంలోని ఎస్పి ఛాంబర్ నందు వారి సతీమణి అంజలి కుమారికి,జిల్లా ఎస్పీ శ్రీ ఎస్వీ.మాధవ్ రెడ్డి వీడో ఫండ్ కింద, 50,000, కార్పస్ ఫండ్ కింద 25000 చెక్కులను, అందజేశామన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని, మృతుడి కుటుంబానికి రావలసిన ఇతర ఆర్థిక సహాయాన్ని కూడా త్వరలోనే అందిస్తామన్నారు. వారికి పోలీస్ శాఖ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎన్.విష్ణు,ఏవో సుజాత , ఎస్బిసిఐ రవీందర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల భారంతో రైతు ఆత్మహత్య

విశాలాంధ్ర - ఓబుళదేవరచెరువు : వ్యవసాయం, పాడి పశువుల పెంపకం కోసం చేసిన అప్పులు పెరిగి తీవ్ర మనస్థాపానికి గురై రైతు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బసప్పగారిపల్లిలో చోటుచేసుకుంది. ఎస్ఐ గోపి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తేపల్లి ఆంజనేయులు (59) నాలుగు ఎకరాల్లో మూడు బోర్లు వేసాడు. సరిగా నీళ్లు పడలేదు దీంతో అప్పులు పెరిగాయి. మూడు నెలల క్రితం ఒక పాడి ఆవు అనారోగ్యంతో మృతి చెందింది. ఇటీవల రూ.70 వేలకు పాడి ఆవును కొనుగోలు చేశాడు. మూడు రోజులుగా అదికూడా తీవ్ర అనారోగ్యానికి గురై నడవలేని స్థితి చేరుకుంది. దీంతో తీవ్ర ఆవేదనకు గురైన రైతు ఈ పాడి ఆవు కూడా చనిపోతే తనకు అప్పులు మరింత భారం అవుతాయని ఆవేదనకు గురై గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చు నని కుటుంబ సభ్యులు అనసూయమ్మ , పురుషోత్తం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఐదుగురు వాలంటీర్లకు షోకాజ్ నోటీసు

విశాలాంధ్ర - అగళి : అగళి సచివాలయ పరిధిలో పనిచేస్తున్న ఐదు మంది వాలంటీర్లకు శుక్రవారంఎంపిడిఓ నరేంద్ర కుమార్ షోకాజ్ నోటీస్ జారీ చేశారు. పంచాయతీ వార్డు ఉప ఎన్నికల్లో భాగంగా గ్రామ వాలంటీర్లు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారని టిడిపి నాయకులు పిర్యాదు చేయడం తో ఉన్నతధికారుల ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసు లుజారీ చెసారు. ఎన్నికల ప్రచారం లో గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారదని కమీషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన అతిక్రమించి ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి అగళి పంచాయతీ రెండో వార్డు మెంబర్ వైఎస్ఆర్సిపి మద్దతు అభ్యర్థి లక్ష్మీనరసప్ప ఉప ఎన్నికల ప్రచారం లో గురువారం ఎన్ రమేష్, నాగరాజు ఎస్ గౌరమ్మ, ఎమ్ ఎన్ హర్షవర్ధన్, ఎ సుల్తాన్, అను వాలంటీర్లు పాల్గొన్నారు. కావున ఈ ఐదు మందికి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు చేశారు.24 గంటలో షోకాజ్ నోటీసు లకు సంజాయిషి ఇవ్వాలని ఎంపీడీవో నరేంద్ర కుమార్ తెలిపారు.

అక్రమ ఇసుక తరలింపుపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు:అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలింపులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి ఆర్డీఓ భాగ్యరేఖ పేర్కొన్నారు.తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రామనాథరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్, ఆర్ఐ నాగేంద్ర, హౌసింగ్ ఏఈ హరిప్రసాద్ రెడ్డిలతో సమీక్షించారు.జగనన్న కాలనీలు, ఇతర ప్రాంతాలల్లో పక్కాఇల్లు నిర్మించుకొంటున్న లబ్ధిదారులు హౌసింగ్ ఏఈ, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జారీ చేసిన పర్మిట్లతో సమీపంలోని ఇసుక రీచ్ల నుంచి ఇసుక ను తీసుకోవాలన్నారు. జగనన్న లబ్ధిదారుల ఇల్ల నిర్మాణాలకు ఇసుక సమస్య తలెత్తకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటర్ జాబితా పరిశీలన పై అన్ని రాజకీయ పార్టీల కమిటీ సభ్యులతో ఇంటింట సందర్శన చేపట్టి సర్వేను త్వరగా పూర్తి చేయాలన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

విశాలాంధ్ర-తనకల్లు: మహిళా సాధికారతకు మూల స్తంభాల పనిచేస్తున్నామని మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని మండల యానిమేటర్ల సంఘం అధ్యక్షుడు రామచంద్ర తన సహచరులతో కలిసి ఏపీఎంకు వినతి పత్రం అందించాడు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సంఘాల ఏర్పాటు జీవనోపాదులు కల్పించడంతోపాటు ప్రభుత్వ పథకాలను మహిళా సంఘాలకు చేరువచేసి అహర్నిశలు కష్టపడుతున్నామన్నారు.25 వేల రూపాయల జీతంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

పేద ప్రజలందరికీ కంటి వెలుగు

విశాలాంధ్ర-ధర్మవరం: పేద ప్రజలందరికీ కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యము అని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జయసింహ, నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం మాట్లాడుతూ పట్టణంలో రోటరీ క్లబ్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 32 వేల మందికి పైగా కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించి,(రవాణా సౌకర్యం ఉచితం) కంటి వెలుగులు ప్రసాదించడం జరిగిందన్నారు. ఈనెల 13వ తేదీన నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 96 మందికి కంటి ఆపరేషన్ల కొరకు ఎంపిక చేయడం జరిగిందని, ఇందులో ఈనెల 16వ తేదీన 56 మందిని 18వ తేదీన 40 మందిని ఉచిత కంటి ఆపరేషన్లను నిర్వహించామని, తదుపరి ఉచితంగా కంటి అద్దాలు కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. కంటి సమస్య ఉన్నవారు కంటి శుక్లము ఉన్నవారు లేదా ఇతరత్రా సమస్యలు ఉన్నవారు మా రోటరీ క్లబ్ వారితో సంప్రదించి, కంటి వైద్య చికిత్సలను కూడా ఉచితంగా పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరేందర్ రెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

20 న రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్జీవో హెూమనందు ఈనెల 20వ తేదీ ఉదయం 9 గంటలకు అఖిలభారత రామ్ చరణ్ యువసేన సంఘము రెడ్ క్రాస్ సొసైటీ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఐఆర్సిఎస్ కార్యదర్శి శివయ్య, కన్వీనర్. కన్నా వెంకటేష్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నెగిటివ్ గ్రూపుల రక్త లభ్యత ఎక్కువగా ఉందని, వారి కోసం నెగిటివ్ గ్రూపుల వాట్సాప్ వేదిక ఏర్పాటు చేయుచున్నామని, ఆసక్తి కలవారు సెల్ నెంబర్ 9885224759, లేదా 9885224759 నెంబర్ ద్వారా నమోదు చేసుకోవాలని ఐ ఆర్ సి ఎస్ చైర్మన్ డాక్టర్ నర్సింహులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రక్త దాతలుగా గుర్తింపు పొందాలని తెలిపారు.

పేదవాని ఆకలి తీర్చడం దైవ సేవతో సమానం

విశాలాంధ్ర-ధర్మవరం:పేదవాని ఆకలి తీర్చడం దైవ సేవతో సమానమని శ్రీ సత్య సాయి సేవ సమితి నిర్వాహకులు, కన్వీనర్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నాడు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో 380 మంది రోగులకు భోజనపు ప్యాకెట్లను గర్భిణీ స్త్రీలకు స్వీట్లు ఆసుపత్రి వైద్యులు, సిస్టర్లు చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి దాతగా పడిగేరీ కేశవ నారాయణకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ప్రభుత్వఆసుపత్రిలోని రోగులకు ఇటువంటి భోజన సదుపాయం సత్య సేవా సమితి వారు చేయడం నిజంగా రోగులకు ఒక వరంలాగా మారిందని తెలిపారు. డాక్టర్ నజీర్ శ్రీ సత్య సాయి సేవ సమితి వరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి కార్యక్రమాలకు ఆసక్తిగల దాతలు సెల్ నెంబర్ 9966047044 కు గాని 903044065కు గాని సంప్రదించాలని తెలిపారు.

గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు

గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి పద్మజ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని కిరికిర 1 విలేజ్ హెల్త్ క్లినిక్ నందు, బేవనహళ్లి పీహెచ్సీ వైద్యాధికారిణి పద్మజ 31మంది గర్భిణీ స్త్రీలకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ, గర్భవతులు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తినాలని, బిపి, షుగర్ నార్మల్ గా ఉండాలని, రక్తము 11 గ్రాముల కంటే ఎక్కువ ఉండాలని, ప్రభుత్వ ఆసుపత్రి నందు కాన్పు చేయించుకోవాలని, ప్రతి గర్భవతి కూడా పగలు రెండు గంటలు విశ్రాంతి తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రం నందు ఇచ్చు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని, ప్రతిరోజు పాలు, గుడ్లు, క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ ఆదిల్, ఎం ఎల్ హెచ్ పి మౌనిక, ఏఎన్ఎంలు లక్ష్మి, రోజా, ఆశా కార్యకర్తలు వెంకటలక్ష్మి, భాగ్యలక్ష్మి, మాధవి, మంజులతోపాటు గర్భవతులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోర్టు సముదాయమునందు సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ శనివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి ఆదేశాల మేరకు, జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కచ్చిదారులు, న్యాయవాదులు, పోలీసులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, రాజీవి కాదగు సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కరించుకోగలరని వారు తెలియజేశారు. రాజీమార్గమే రాజ మార్గము అని కూడా వారు తెలిపారు.

ఏడు శనివారముల వ్రతము

విశాలాంధ్ర-ధర్మవరం:పట్టణంలోని శ్రీనివా స నగర్ లో గల లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఏడు శనివారాల వ్రతమును నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చెన్నం శెట్టి జగదీష్,కార్యదర్శి జింకా రాజేంద్ర ప్రసాద్,కోశాధికారి చెన్నం శెట్టి శ్రీనివాసులు, అర్చకులు రాజేష్ ఆచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ ఈ వ్రతం ప్రతి శనివారం ఆలయంలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నాం 12 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా సెప్టెంబర్ 8వ తేదీ శుక్రవారం సాయంత్రం లక్ష్మీ కుబేర వ్రతం కూడా నిర్వహిస్తామని తెలిపారు. ఈ వ్రతం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని,పూజ తదితర విషయాలకు అర్చకున్ని సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9985245013 లేదా 9959706783 లేదా 9440355720కు సంప్రదించాలని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని భక్తాదులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎస్సై కు ఘన సన్మానం

విశాలాంధ్ర-తలుపుల: సానిగర్ స్టేషన్ నందు ఎస్సై మక్బుల్ బాషాకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున తన సేవలను గుర్తించి ఉత్తమ ప్రతిభ అవార్డు ను పోలీస్ డిపార్ట్మెంట్ వారు మంత్రి గుమ్మనూరు జైరాం, ఎస్పి మాధవరెడ్డి చేతులమీదుగా అవార్డు ను అందించారు. ఈ సందర్భం గా తలుపుల మండల రాజకీయ పలు నాయకులు, స్థానిక ప్రజలు ఘనంగా శాలువాలు పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డీకే బాబు, ఎంపీపీ రఫీ నాయక్, మాజీ సర్పంచులు బి సూర్యనారాయణ రెడ్డి, ఫయాజ్ అహ్మద్ ప్రభువు వర్ధన్, మౌలా, శ్రీధర్, బొట్టు రమణ, హుస్సేన్ మియా, శ్రీను, రమేష్, కుమార్, గంగాధర, పోస్ట్ భాష పాల్గొన్నారు.